నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి 1
శుక్రవారం 21 ఏప్రిల్ 2023

అంబేద్కర్‌నగర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని అంబేద్కర్‌నగర్ సర్పంచ్ మధురవాయి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహంతో పాటు బౌద్ధ విగ్రహాలకు పూలమాలలు వేశారు. బౌద్ధ ధర్మ సన్యాసులచే ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం గ్రామస్తులందరికీ అన్నదానం చేపట్టారు. ప్రతి ఏటా ఏప్రిల్ 20న అంబేద్కర్ జయంతి వేడుకలను జరుపుకొనున్నట్టు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మూసా, స్థానిక నాయకులు వసంత్ కామ్లే, ఉద్దాస్, సూర్యకాంత్ వాగ్మారే, నారాయణ, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు



నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రంలోని మజీద్‌లో గురువారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లింలు నమాజ్‌ను ముగించి పండ్లు ఫలాలతో ఉపవాస దీక్షను విరమించారు. కార్యక్రమంలో సర్పంచ్ తీర్మాల్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ జాఫర్ షా, ఉప సర్పంచ్ విట్టల్, ముస్లిం పెద్దలు, మైనార్టీ కమిటీ ప్రెసిడెంట్ రియాజుద్దీన్, వైస్ ప్రెసిడెంట్ అతిక్, కాసిం, లాయక్ అలీ, నాయకులు సోదరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా
సంక్షేమ పథకాలు

- స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-నసురుల్లాబాద్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తున్నట్లు శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం బీర్కూర్ మండలంలోని దామరంచ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. దామరంచ గ్రామంలో రూ.3.35 కోట్లతో నిర్మించిన హై లెవల్ వంతెనతో పాటు పల్లె దవాఖాన, 20 లక్షలతో సహకార సంఘం గిడ్డంగి, 2లక్షలతో అంబేద్కర్ విగ్రహం ఎదుట స్తూపంను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం 8 ఏళ్ల కాలంలో రాష్ట్ర అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అందరికీ అందుతున్నాయని తెలిపారు. తెలంగాణలో అమలు అవుతున్న పథకాలు ఇతర ఏ రాష్ట్రాల్లో అమలు కావడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుబంధు, కళ్యాణలక్ష్మీ, రైతు బీమా, ఉచిత కరెంట్, వంటి పథకాలు ఎక్కడా లేవన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందన్నారు. రైతులకు కులం, మతం, ప్రాంతం లేదన్నారు. అర్హులైన వారికి మాత్రమే పెన్షన్లు మంజూరు అవుతాయని తెలిపారు. బాన్సువాడ నియోజకవర్గానికి రాష్ట్రంలో అత్యధికంగా పదివేల రెండు పడకల గదుల ఇళ్ళు మంజూరు అయ్యాయని. గృహ లక్ష్మి పథకం ద్వారా ఇల్లు లేని వారికి మూడు లక్షల రూపాయల పథకం వచ్చిందన్నారు. అర్హులైన వారందరికీ ఇల్లు మంజూరు చేయిస్తాన్నారు.

గర్భిణీ స్త్రీలు, శిశువుల కోసం బాన్సువాడలో రూ.20 కోట్లతో మాతా-శిశుఆసుపత్రిని నిర్మించి సేవలు అందిస్తున్నామన్నారు. మాతా - శిశు ఆసుపత్రి ఏర్పాటుతో బాన్సువాడ ప్రాంతంలో ప్రవేటు హాస్పిటల్‌లు తగ్గిపోయాయని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో రాజాగౌడ్ తహసీల్దార్ రాజు ఎంపీడీవో భాను ప్రకాష్, ఎంపీపీ రఘు, మాజీ జడ్పిటిసి సతీష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్, సీనియర్ నాయకులు ప్రదీప్, వెంకటరెడ్డి, అబ్దుల్ నబి, సర్పంచ్ ఎంపీటీసీ, రైతులు, అధికారులు తదితరులు హాజరయ్యారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న స్పీకర్

పల్లె దావఖానాకు అధిక ప్రాధాన్యత..

ప్రజా ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందనడానికి నిదర్శనం పల్లె దవాఖానాలని, పేదల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పల్లె దవాఖానాలు ఏర్పాటు చేస్తున్నామని శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం కామారెడ్డి జిల్లా బాన్సువాడ డివిజన్ పరిధిలోని బీర్కూరు మండలం ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహిళ ఆరోగ్య రక్షణ పథకం అమలు తీరుపై డాక్టర్ శ్రీలేఖను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రి వైద్యుల చేత శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి వైద్య, ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క రోగి ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పలు రకాల ఉచిత పరీక్షలు, ఉచిత మందులు పంపిణీ చేస్తారని వివరించారు. అలాగే ఉమ్మడి మండలంలో కేసీఆర్ కిట్‌లపై అవగాహన కల్పించారు. కేసీఆర్ కిట్టు ద్వారా వచ్చే డబ్బుల వివరాలను వివరించారు. వీరి వెంట వైద్య ఆరోగ్య కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రవీందర్, రాములు, అధికారులు నాయకులు తదితరులు ఉన్నారు.

తూతూ మంత్రంగా
జిల్లా సర్వసభ్య సమావేశం

- హాజరుకాని ఎమ్మెల్యేలు
- పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని ఏకగ్రీవ తీర్మానం



మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జెడ్పీ సర్వసభ్య సమావేశం తూతు మంత్రంగా నిర్వహించారు. సర్వసభ్య సమావేశానికి జిల్లాలోని ఏ ఒక్క ఎమ్మెల్యే హాజరుకాలేదు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం జెడ్పీ సర్వసభ్య సమావేశాన్ని జడ్పీ చైర్‌పర్సన్ శోభ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడారు. జిల్లా అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా ప్రజా ప్రతినిధులు చూడాలని తెలిపారు. గ్రామపంచాయతీ, ఉపాధి హామీ, వైద్యం, తాగునీరు, పౌర సరఫరా, అటవీశాఖ, విద్యుత్తు, వ్యవసాయ శాఖలపై సమీక్ష నిర్వహించారు. జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్ మాట్లాడారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని జెడ్పీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేయాలని కోరారు. సభ్యులు తీర్మానానికి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, శిక్షణ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డీఎఫ్ఓ నిఖిత, జెడ్పీ సీఈవో సాయాగౌడ్, సీపీఓ రాజారాం, డీపీఓ శ్రీనివాసరావు, డీఆర్‌డీవో సాయన్న, జెడ్పీటీసీ సభ్యులు మనోహర్ రెడ్డి, తిరుమల్ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీలత, ఎంపీపీలు, అధికారులు పాల్గొన్నారు.



హాజరైన ప్రజాప్రతినిధులు

వీవోఏలకు కనీస వేతనాలు అమలు చేయాలి

నవతెలంగాణ-భిక్కనూర్

వీవోఏలకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని బస్సాపూర్ గ్రామ సర్పంచ్ మల్లేష్ మంజుల మల్లారెడ్డికి గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పేదరిక నిర్మూలన కార్యక్రమంలో పాల్గొంటున్న తమకు నెలకు రూ.26 వేలు వేతనం ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బిక్షపతి, పంచాయతీ కార్యదర్శి దయాకర్, వివోఏలు పాల్గొన్నారు.



ఉరేసుకొని ఇద్దరు ఆత్మహత్య

నవతెలంగాణ-లింగంపేట్/సదాశివనగర్

మండలంలోని నల్లమడుగు గ్రామానికి చెందిన కొండ శ్రీనివాస్ (38) బుధవారం రాత్రి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు లింగంపేట ఎస్సై శంకర్ తెలిపారు. పోలీసుల వివరాలు ప్రకారం.. కొండ శ్రీనివాస్ లింగంపేటలోని మైనారిటీ స్కూల్లో హాస్టల్ నందు వంట మనిషిగా పనిచేస్తున్నాడు. అయితే మంగళవారం సాయంత్రం కటుంబ సభ్యులతో గొడవ చోటుచేసుకుంది. అయితే అదే రోజు సాయంత్రం హాస్టల్‌లో పనికి వెళ్లి తిరిగి బుధవారం ఉదయం 9 గంటలకు మళ్ళీ భార్య భర్తల మధ్య గొడవ జరిగింది. దీంతో ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయాడు. తర్వాత కొద్ది సేపటికి శ్రీనివాస్‌కు కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. అయితే గ్రామ శివారులో అటవీ ప్రాంతంలో శ్రీనివాస్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుని ఉన్నట్టు గ్రామస్తులు గురువారం సాయంత్రం గుర్తించారు. కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకున్నాడా? లేదా ఎవరైనా హత్య చేశారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం కోసం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య..

సదాశివనగర్ : ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మండలంలోని ధర్మారావుపేట్ గ్రామానికి చెందిన అవుసుల ఆకాష్ (19) తాగుడికి బానిసై ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లి భారతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం కోసం కోసం కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలించారు.

చెట్టుపై నుంచి పడి ఒకరు మృతి

నవతెలంగాణ-లింగంపేట్

చెట్టుపై నుంచి పడి ఒకరు మృతిచెందారు. ఎస్సై శంకర్ వివరాల ప్రకారం.. మండలంలోని కన్నాపూర్ తండాకు చెందిన జీతావత్ బాల్య (50) మామిడికాయల కోసం చెట్టు ఎక్కాడు. చెట్టు కొమ్మ విరగడంతో అదుపుతప్పి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పోలీస్‌స్టేషన్లో యువకుడి ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-తాడ్వాయి

తాడ్వాయి పోలీస్‌స్టేషన్లో ఓ యువకుడు ఆత్మహత్యాయత్నం చేసుకున్నట్టు జిల్లా ఎస్పీ శ్రీనివాసరెడ్డి తెలిపారు. వివరాలిలా ఉన్నాయి.. మండల కేంద్రానికి చెందిన లాలమ్మల సంతోష్ (33) అనే యువకుడు బుధవారం సాయంత్రం డయల్ 100కు ఫోన్ చేశాడు. తన సెల్‌ఫోన్‌ను ఓ వ్యక్తి ఎత్తుకెళ్లారని తెలిపారు. ఈ విషయమై స్థానిక పోలీసులు సంతోష్ ఇంటి వద్దకు వెళ్లి వివరాలు సేకరించారు. అనంతరం అదే రాత్రి సమయంలో నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి నిప్పంటించుకున్నాడు. అక్కడే ఉన్న పోలీసులు వెంటనే అప్రమత్తమై ఆయనపై ఉన్న మంటలను ఆర్పి వేశారు. చికిత్స నిమిత్తం వెంటనే పోలీస్ జీప్‌లో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. సంతోష్‌పై పోలీస్ స్టేషన్లో 8 కేసులు ఉన్నాయి. ఆయనపై రౌడీషీట్ కేసు సైతం నమోదై ఉంది. కాగా సెల్‌ఫోన్‌ను సంతోష్ నుంచి ఎవరు లాక్కున్నారనే విషయం తెలియడం లేదు. సెల్‌ఫోను లాక్కోవడంతోనే గొడవ జరిగి జీవితంపై విరక్తి చెంది ఉంటారా లేదా పోలీసులు ఆయనను భయపెట్టారా అనే విషయమై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భార్య సోను ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి తండ్రి బాలయ్య, తల్లి, ఏడాది కుమారుడు ఉన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న సీపీ

హనుమాన్ ఆలయాభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే జాజాల సురేందర్

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని పరమళ్ళ గ్రామంలోని హనుమాన్ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎల్లారెడ్డి శాసనసభ్యులు జాజాల సురేందర్ హామీ ఇచ్చారు. గురువారం మండలంలోని పరమల గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. అదేవిధంగా గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలను గ్రామస్తులను, సర్పంచ్‌ను అడిగి తెలుసుకున్నారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని, వెంటనే వాటిని పరిష్కరిస్తానన్నారు. అనంతరం గ్రామానికి చెందిన ఇద్దరికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు శెట్టిపల్లి గ్రామానికి చెందిన నాయకోటి సత్యనారాయణ అనారోగ్యంతో బాధపడుతూ ఇంటికి పరిమితం కావడంతో ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదే గ్రామానికి చెందిన సాయిలు తల్లి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఒంటరి సిద్ధారెడ్డి, లింగంపేట్ సింగిల్ విండో చైర్మన్ దేవేందర్ రెడ్డి, శెట్టిపల్లి సర్పంచ్ పద్మాగంగారెడ్డి, పర్మల్ల సర్పంచ్ పర్వయ్య ఎంపీటీసీ రూప్ సింగ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దివిటి రమేష్, పర్మల్ల మాజీ సర్పంచ్ బద్ద లక్ష్మయ్య, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నరహరి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అట్టెం శీను, మాజీ ఎంపీపీ ముధం సాయిలు తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

అన్ని మతాలనూ గౌరవిస్తాం

- డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి



భూమిపూజ చేస్తున్న భాస్కర్‌రెడ్డి

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తుందని డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం రాత్రి నసురుల్లాబాద్ మండలంలోని మైలారం గ్రామంలో మసీదు నిర్మాణానికి ప్రభుత్వం రూ.20లక్షల నిధులు మంజూరు చేయడంతో ఆయన భూమి పూజ చేశారు. మసీదు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెరిక శ్రీనివాస్, జిల్లా కో ఆప్షన్ నెంబర్ మజీద్, సర్పంచ్ యశోద మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మొరం తవ్వకాలపై నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని హండేకేలూర్ గ్రామపంచాయతీ పరిధిలోని చెరువు వద్ద అక్రమ మొరం తవ్వకాలు చేపట్టడంతో ఆ గ్రామ సర్పంచ్ నీలావతి హనుమాన్లు తహసీల్దార్ చాంబర్ ఎదుట నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ పరిధిలో అనుమతులు లేకుండా అక్రమ మొరం తవ్వకాలపై తహసీల్దార్‌కు సమాచారం ఇస్తే పట్టించుకోకపోవడంతో నిరసన తెలిపారు. సర్పంచ్‌కు బీజేపీ నాయకులు మద్దతు తెలిపారు. తహసీల్దార్ అనిల్ కుమార్ స్పందిస్తూ కార్యాలయ సిబ్బందిని ఆ గ్రామానికి పంపించి అక్కడ తవ్వకాలు చేపడుతున్న ప్రొక్లెయిన్, అలాగే ట్రాక్టర్లను సీజ్ చేయాలని ఆదేశించారు. అధికారులు వెళ్లే వరకు చెరువులో ఎలాంటి వాహనాలు లేకపోవడంతో సర్పంచ్ నిరసనకు అధికారులు దిగి వచ్చినా ఫలితం లేకుండా పోయింది.

24 నుంచి సీపీఐ పల్లె యాత్ర ప్రారంభం

నవతెలంగాణ-కామారెడ్డి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. సీపీఐ జాతీయ కమిటీ పిలుపు మేరకు ప్రజల సమస్యలపై సీపీఐ పల్లెయాత్ర కార్యక్రమాన్ని ఈ నెల 24 నుంచి చేపడుతున్నట్టు ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు ఆ పార్టీ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్.దశరథ్ తెలిపారు. గురువారం సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. సింగరాయపల్లి గ్రామం నుంచి కామ్రేడ్ సామగాని అంజన్న విగ్రహానికి పూల మాలవేసి అనంతరం బహిరంగ సభ నిర్వహించనున్నట్టు తెలిపారు. అనంతరం జిల్లాలోని పలు మండలాల్లో కార్యక్రమం కొనసాగుతుందని అనంతరం 29న కామారెడ్డి జిల్లా మున్సిపల్ ఆఫీస్ ముందు పనిహారం రంగాచారి విగ్రహానికి పూలమాలవేసి అనంతరం వేలాది మందితో కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని సమస్యలను కలెక్టర్‌కు విన్నవిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి పి.బాలరాజ్, జిల్లా నాయకులు బత్తుల దేవయ్య, ఈశ్వర్, జి.మల్లేష్, సామగాని లింగం, ఎల్.శ్యామల, మనమ్మ, హనుమాన్లు, సాయిలు, రాములు, బోడి లింగం, మంగలి సాయిలు, నాగరాజు, రేణుక తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎల్.దశరథ్

సమాజానికి మంచి పాటలు అవసరం

- సీడీ ఆవిష్కరించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-తాడ్వాయి

సమాజానికి మంచి పాటలు ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. కామారెడ్డిలోని కలెక్టర్ కార్యాలయంలో గురువారం పాటల సీడీని ఆవిష్కరించారు.

తాడ్వాయి మండ లంలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన కౌడి రవి దర్శకత్వం వహించి రూపొందించిన 'ఒక మంచి మనిషి కావాలి' అనే పాట సీడీని కలెక్టర్ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువకవి రవీందర్ మరెన్నో పాటలు రచించాలని కోరారు. సమాజాన్ని తేజోవంతం చేయడానికి పాటల ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు సిరిసిల్ల గఫూర్ శిక్షక్, నాయకులు మనోహర్‌రావు, మెట్టు రవీందర్, సూరారం శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి భక్తుల విరాళం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి తిప్పాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఉమారాణి 5,011 రూపాయలు, గీతా 5,011, బాలా చారి 2,011, విష్ణు ప్రియ 1,011, దయాకర్ 1,011 ఆలయ చైర్మన్ సిద్దరాములుకు అందజేశారు. ఈ సందర్భంగా విరాళం అందజేసిన వారిని శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు దాయారి సాయిరెడ్డి, సర్పంచ్ స్వామి, మాజీ వైస్ ఎంపిపి రాజయ్య, విడిసి అధ్యక్షులు నాగరాజు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలి

నవతెలంగాణ-బోధన్

అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని, సొంత స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షల ఇవ్వాలని, నెలకు రూ.10వేలు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, రేషన్ కార్డులు తక్షణమే మంజూరు చేయాలని కోరుతూ గురువారం సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా పార్టీ ఆధ్వర్యంలో బోధన్ పట్టణలో ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బోధన్ సబ్ డివిజన్ కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ.. బోధన్ పట్టణంతో పాటు మండల పరిధిలోని గ్రామాలలో ఇండ్లు లేని నిరుపేదలు కిరాయి ఇండ్లలో ఉంటూ ఇంటి అద్దె చెల్లించలేక చేసిన కష్టంతో కుటుంబాలను పోషించుకోటానికి ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఒకే ఇంట్లో రెండు మూడు కాపురాలు చేస్తూ ఇబ్బందుల పాలవుతున్నారని వారందరికీ డబుల్ బెడ్ రూములు నిర్మించి ఇవ్వాలని, సొంత స్థలాలు ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ.10లక్షలు (కేంద్రం ఐదు లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు) ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల వచ్చే ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర పాలకులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. బోధన్ మండల కార్యదర్శి పడాల శంకర్, సహాయ కార్యదర్శి సుల్తాన్ సాయిలు, పీవో డబ్ల్యు బోధన్ పట్టణ అధ్యక్షురాలు బి.నాగమని, జిల్లా నాయకురాలు బిపాషా బేగం పాల్గొన్నారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

నవతెలంగాణ-గాంధారి

అగ్నిమాపక వారోత్సవ ముగింపు వేడుకలు గురువారం గాంధారి అగ్నిమాపక కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అగ్నిమాపక శాఖ అధికారి సంతోష్ మాట్లాడుతూ.. గత ఏడు రోజులుగా మండలంలో అగ్నిమాపక వారోత్సవ పురస్కరించుకొని వివిధ కార్యక్రమాలను నిర్వహించామని అగ్ని ప్రమాదాలు నివారణకు ప్రజలకు అవగాహన కల్పించామని ఆయన తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ గోవర్ధన్, గాంధారి సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, ఆర్.ఐ నరసింహరెడ్డి, కోఆప్షన్ మెంబర్ ముస్తప్ప తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నిజామాబాద్
2
శుక్రవారం 21 ఏప్రిల్ 2023

వికలాంగులకు 10 రోజులు శిక్షణ



నవతెలంగాణ-సిరికొండ

గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద, నిరుద్యోగ వికలాంగులకు డిచ్ పల్లి మండల కేంద్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో 10 రోజులు శిక్షణ కార్యక్రమం ఉంటుందని, వికలాంగులు సమాజంలో తమ కాళ్లపై నిలబడి స్వయం ఉపాధి పొందాలని డిఆర్ డివో ఫౌండర్ తెలంగాణ స్టేట్ అధ్యక్షులు సత్తి సాయన్న కోరారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. శిక్షణ కోసం సదరం సర్టిఫికెట్, ఆధార్ జిరాక్స్, రేషన్ కార్డ్ జిరాక్స్, రెండు ఫొటోలతో 8074207436, 095542267పై నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు. అప్లికేషన్ ఫారం అందజేస్తామని అన్నారు. స్వర్ణ భారతి, ఆర్ఎస్ ఈ టి ఐ ట్రస్ట్ ద్వారా శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు.

సౌదీ నుంచి క్షేమంగా ఇంటికి చేరిన కోమన్‌పల్లి వాసి

నవతెలంగాణ-ఆర్మూర్

కోమన్‌పల్లి వాసి గల్ఫ్‌నుంచి క్షేమంగా స్వదేశానికి చేరారు. మండలంలోని కోమన్‌పల్లి వాసి గుండేటి అజయ్‌కుమార్ ఉపాధికోసం డ్రైవర్ ఉద్యోగం కోసం సౌదీకి వెళ్లాడు. అక్కడ చెప్పిన పని కల్పించక జీత బత్యాలు లభించక ఇంటికి రావాలంటే పెనాల్టీ కట్టి పొమ్మని కంపెనీ సతాయించారు. దీంతో అజయ్ కుమార్ కుటుంబ సభ్యులు " మైగ్రేట్ రైట్స్ అండ్ వెల్ఫేర్ ఫోరమ్ అధ్యక్షుడు కోటపాటి నరసింహం నాయుడును సంప్రదించారు. ఎలాగైనా తమ కొడుకును ఇంటికి రప్పించాలని వేడుకున్నారు. వెంటనే స్పందించిన కోటపాటి అక్కడి కంపెనీ అధికారులను ఇక్కడి నుండి పంపిన ఏజెంటుతో మాట్లాడారు. అజయ్ కుమార్‌ను ఏ విధమైన ఫెనాల్టీ లేకుండా ఇంటికి వచ్చే విధంగా ప్రయత్నించి సఫలీ కృతమయ్యారు. ఇంటికి చేరిన అజయ్ కుమార్ తన కుటుంబ సభ్యులను వెంట బెట్టుకొని పట్టణానికి వచ్చి కార్యాలయంలో కోటపాటిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

ఇండ్ల నిర్మాణానికి 10 లక్షలు అందించాలి

- విద్యావంతులైన నిరుద్యోగులకు పదివేల జీవన భృతి ఇవ్వాలి
- అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం, సీపీఐఎంఎల్ ప్రజాపంథా
- మండలకేంద్రాల్లో ర్యాలీ, తహసిల్దార్లకు వినతులు

నవతెలంగాణ-విలేకరులు

నిజామాబాద్ సిటీ : ఇళ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం, ఇల్లు నిర్మించి ఇవ్వాలని, ఖాళీ స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంథా నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డిఓకు వినతిపత్రం అందజేశారు. సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా నగర కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ అర్హులైన పేదలకు ఇల్లు నిర్మించే విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్యాయం చేస్తూన్నాయన్నారు. ప్రభుత్వం స్పందించి ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు వి.గోదావరి, జిల్లా ప్రధానకార్యదర్శి కే.సంధ్యారాణి, పీడీఎస్‌యు జిల్లా ప్రధానకార్యదర్శి కే.గణేష్, నగర అధ్యక్షులు అశుర్, ఐఎఫ్టీయు జిల్లా నాయకులు కిరణ్ పాల్గొన్నారు.

సిరికొండ: నిరుద్యోగులను, పేద ప్రజలను దగా చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని ఏఐపికేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రామకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. 10 కేజీల సన్న బియ్యంతో పాటు,12 రకాల నిత్యవసర సరుకులు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూములు గులాబీ కార్యకర్తలకు ఇచ్చారు తప్ప పేద ప్రజలకు వచ్చిన పాపాన పోలేదన్నారు. టీఆర్ఎస్ ఎన్నికల ప్రణాళికలో ఉద్యోగాలు వచ్చేంతవరకు నిరుద్యోగ భృతి ఇస్తానని ఎన్నికలలో అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చి అమలుచే యలేదన్నారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపందా డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్ రమేష్, ప్రజాపంతా డివిజన్ నాయకులు, కే రాజేశ్వర్, పీఓడబ్ల్యు డివిజన్ అధ్యక్షురాలు పి రమ, ప్రగతిశీల రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి బాబన్న, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం సాయ రెడ్డి, ప్రజాపంథా నాయకులు పాల్గొన్నారు.

ఆర్మూర్: అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని, ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల కేంద్ర ప్రభుత్వం 5 లక్షలు ఇవ్వాలని, కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. సబ్ డివిజన్ కార్యదర్శి కిషన్ అధ్యక్షత వహించగా ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి వి.ప్రభాకర్ మాట్లాడుతూ.. కొత్త రేషన్ కార్డుకు అప్లై చేసుకున్న వారందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. డివిజన్ కార్యదర్శి బి, దేవారం మాట్లాడుతూ పేదవాళ్లకు డబుల్ బెడ్ రూములు ఇండ్లు మంజూరు అయ్యేంత వరకు పోరాటం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సబ్ డివిజన్ నాయకులు శేఖర్, నరేందర్, ఆకుల గంగన్న, పద్మక్క సునీత, లక్ష్మి అనిల్ కుమార్, యువజన సంఘం నాయకులు తూర్పాటి శ్రీనివాస్, బొట్ల రాజు, నజీర్ నిఖిల్, వంశీ, ఆకాష్ పాల్గొన్నారు

కమ్మర్‌పల్లి: విద్యావంతులైన నిరుద్యోగులకు నెలకు రూ.10వేల జీవన32

భృతి అందించాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సారా సురేష్ డిమాండ్ చేశారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ సురేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రేషన్ కార్డులు లేని వారికి జారీ చేయాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల్లో వచ్చిన హామీను తుంగలో తొక్కి, తొమ్మిది సంవత్సరాల కాలం మాటలతోనే వెళ్లదీశాడని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా ప్రతి రేషన్ కార్డుకు 10కిలోల సన్న బియ్యం ఇవ్వాలని, రూ.450కి గ్యాస్ సిలిండర్ అందించాలని తెలిపారు. ఉద్యోగాల భర్తీ కోసం నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారని, కొంతమందికైతే ఉద్యోగ అర్హత వయస్సు కూడా దాటిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ సురేష్‌కు అందజేశారు. అంతకుముందు హసకొత్తూర్ రోడ్డు నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం మండల అధ్యక్షులు బాలయ్య, కార్యదర్శి అశోక్, నాయకులు సత్యనారాయణ గౌడ్, బాలకిషన్, ఆనంద్, అశోక్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సత్యక్క, మండల పార్టీ సభ్యులు రాధక్క లక్ష్మి పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: సీపీఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐఎంఎల్ ప్రజాపంథా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మురళి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తామని ఆశలు కల్పించారన్నారు. మండలంలోని గన్ పూర్, ముల్లంగి గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం శంకుస్థాపనకే పరిమితమైందని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా మండల సహాయ కార్యదర్శి మోహన్, నాయకులు కిషన్, రాజేందర్, జమున, ఆమని, సుమ, సుల్తానా, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నవీపేట్: సిపిఐ ఎంఎల్ ప్రజాపంతా ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తాహసిల్దార్ వీర్ సింగ్‌కు నతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా బోధన్ డివిజన్ కార్యదర్శి రాజేశ్వర్ మాట్లాడారు. కార్యక్రమంలో మండల సిపిఐ ఎంఎల్ నాయకులు సాయినాథ్, సాయిలు, రమేష్, గంగామణి, లక్ష్మీ, గోదావరి మరియు కార్యకర్తలు, పేద ప్రజలు పాల్గొన్నారు.

మోపాల్: మోపాల్ మండల కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేపట్టారు. చంద్రపు సాయి గౌడ్ మాట్లాడుతూ తహసీల్దార్ లతకు వినతిపత్రం అందజేశారు. సమస్యలను కలెక్టర్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాలని తహసీల్దార్ హామీ ఇచ్చారని తెలిపారు.



నిజామాబాద్ సిటీ : పేదలతో కలిసి ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు



కమ్మర్‌పల్లి: వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



మోపాల్ : మాట్లాడుతున్న నాయకులు



నవీపేట్ : ర్యాలీగా వస్తున్న పేదలు

వెల్నెస్ సెంటర్ కోసం శాశ్వత భవనాన్ని ఏర్పాటు చేయాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంప్లాయీస్, పెన్షనర్స్

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎంప్లాయిస్, పెన్షనర్స్, జర్నలిస్టుల, హెల్త్ స్కీము పరిధిలోని వెల్నెస్ సెంటర్‌లో అన్ని వసతులతో కూడిన భవనాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ అలుక కిషన్ సారధ్యంలో పలు సంఘాల ప్రతినిధులు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. వెంటనే అడిషనల్ కలెక్టర్ చిత్రా మిశ్రా నేతృత్వంలోని కమిటీ నగరంలోని పలు భవనాలను పరిశీలించటం జరిగింది. అందులో ప్రధానంగా ప్రభుత్వ ఆసుపత్రి, మెప్మా షెల్టర్ హెూమ్, మెప్మా బిల్డింగ్, ఇతర కమ్యూనిటీ హాల్స్ ను పరిశీలించటం జరిగింది. కలెక్టర్ ను కలిసిన వారిలో తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మామిడాల రవీందర్, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్‌రావు, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శేఖర్‌చ ఇతర సంఘ నాయకులు ఉన్నారు. శుక్రవారం జరగనున్న సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ను కలిసిన వారిలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి మదన్మోహన్, ప్రెస్ క్లబ్ కార్యదర్శి రాజలింగం, టీఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్, అసోసియేట్ ప్రెసిడెంట్ నారాయణరెడ్డి,వివిధ సంఘాల నాయకులు ఆశయ్య, స్వామి దాస్, జగత్ రెడ్డి, లింగయ్య ప్రసాద్ రావు, తదితరులు ఉన్నారు.

నల్లవెల్లి గ్రామాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణడిచ్‌పల్లి

ఇందల్ వాయి మండలంలోని నల్లవెల్లి గ్రామంలో ఏర్పాటు చేయనున్న గ్రంథాలయంను జిల్లా అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా గురువారం ఆకస్మికంగా సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, సర్పంచ్ నోముల విజయలక్ష్మిలక్ష్మారెడ్డి, ఎంపీవో రాజ్ కాంత్ రావు, పంచాయతీ కార్యదర్శి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

గంగా జమున తహజిబ్ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే సాధ్యం

ముస్లింలకు రంజాన్ తోఫాల అందజేత




తోఫాలు అందజేస్తున్న ఎంపీపీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ రాష్టం లో గంగా, జమున, తహజిబ్ ముఖ్యమంత్రి కెసిఆర్ కే సాధ్యమని అన్ని కులాలు, మతాల పండుగల సమయ లో వారికి దుస్తులు అందజేస్తున్నారని, ముస్లింలకు రంజాన్ తోఫాల పేరిట దుస్తులను అందజేశరని ఎంపిపి బాదవత్ రమేష్ నాయక్ అన్నారు. గురువారం ఇందల్ వాయి తహసిల్దార్ కార్యాలయంలో మండలానికి వచ్చిన 200 దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి బాదవత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ ఏ మతానికి చెందిన వారైన వారి వారి పండుగలను సంతోషంగా జరుపుకోవాలన్న సదుద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రంజాన్ పండుగ కోసం ప్రభుత్వం తరుపున కానుకలు పంపించినట్లు తెలిపారు. ముస్లిం లకు ఇఫ్తార్ విందు ఏర్పాటు కోసం మండలానికి 40 వేల రూపాయలు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చిలివెరి గంగా దాస్, వైస్ ఎంపిపి బుసని అంజయ్య, మండల కో అప్షన్ సభ్యులు షేక్ హుస్సేన్, తహసిల్దార్ టివి రోజ,మండల రెవెన్యూ అధికారి మోహమ్మద్ వాహిద్, ఎంపిటిసి చింతల దాస్, సీనియర్ నాయకులు పాశం కుమార్,మండల ఉపాధ్యక్షులు బిరిష్ శెట్టి, ముస్లిం కమిటీ ఇందల్ వాయి మండల అధ్యక్షులు హబీబ్, మస్ జిద్ కమిటీ అధ్యక్షులు ఖాజామియ్య, అబ్దుల్ గఫర్, ఇమ్రాన ఖురేషీ, ఫేక్ సద్దం, చెక్ పావర్ ఎర్రోళ్ల సాయన్న యువ కులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

నందిపేట్‌లో ఇఫ్తార్ విందు



ఇఫ్తార్‌లో ముస్లిం సోదరులతోపాల్గొన్న జడ్పీ చైర్మన్, నాయకులు

నవతెలంగాణ-నంది పేట్

రంజాన్ మాసం పురస్కరించుకుని మైనారిటీ సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసింది. గురువారం సాయంత్రం మండల కేంద్రంలో నూతన షాదిఖానలో ఈ విందును ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్యఅతిథిగా జిల్లా జడ్పి చైర్మన్ దాదన్న గారి విఠల్ రావు , ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...... హిందూ ముస్లిం సోదరులందరు కలిసి సోదర భావంతో జరుపుకునే రంజాన్ పండగని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు.మైనార్టీ ఫంక్షన్ హాల్ కొరకు రూ. 50 లక్షలు నిధుల వెచ్చించి పనులు చివారిదశకు చేరుకున్నాయన్నారు. షాది ముబారక్ తో ఎంతో మంది ముస్లిం మైనారిటీలకు మేలు జరిగిందన్నారు. నూతన షాది ఖాన లో ఇఫ్తార్ విందు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని రాబోయే రోజులలో ముస్లిం మైనార్టీ మహిళల కొరకు కుట్టుమిషన్లు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కో అప్షన్ మెంబెర్ సైయ్యద్ హుస్సేన్, మండల మైనార్టీ అధ్యక్షుడు కలిమ్, ప్రధాన కార్యదర్శి జావిద్, గౌస్, బీఆర్ ఎస్ మండల మైనార్టీ అధ్యక్షుడు పాషా, మైనారిటీ సోదరులు రఫీ, షాదుల్లా, మెయిన్, ఇమ్రాన్, బీఆర్ఎస్ నాయకులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పేదల గుడిసెలను తగలబెట్టడం అన్యాయం

బీఎల్పీ

నవతెలంగాణ-ఆర్మూర్

పేదల గుడిసెలను తగలబెట్టడం అన్యాయమని బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ అన్నారు. పట్టణంలో గురువారం డబుల్ బెడ్ రూం పోరాట కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో ప్రభుత్వ స్థలాల్లో చిన్న చిన్న గుడిసెలు వేసుకున్న పేదల గుడిసెలను ఈనెల 18న తెల్లవారుజామున గుర్తుతెలిన వ్యక్తులు తగలబెట్టడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో గత మూడు సంవత్సరాలుగా బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి ఆధ్యర్యంలో పేదలకు డబుల్ బెడ్ రూం కోసం అనేక సార్లు ఆర్డీవో, తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు ఇచ్చినా డబుల్ బెడ్ రూం ఇవ్వాలేదన్నారు. పట్టణంలోని ఫారెస్ట్ డిపార్మెంట్ కార్యాలయం పక్కన సర్వే నెంబర్ 5051 ప్రభుత్వ స్థలంలో పేదలు వేసుకున్న గుడిసెల వద్దకు స్థానిక ప్రజాప్రతినిధి భర్త వచ్చి ఇక్కడ నుండి గుడిసెలు తొలగించాలని చెప్పి వెళ్లిన ఉదయమే పేదల గుడిసెలు తగబడ్డం చూస్తే అధికార పార్టీ నాయకులే ఇలా చేశారనే అనుమానం వస్తుందన్నారు. నియోజకవర్గం పరిధిలోని నందిపేట్ , మాక్లూర్, ఆలూర్, ఆర్మూర్ రూరల్, పట్టణంలోని ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు మంజూరు చేసి కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయల రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ దండు జ్యోతి , లావణ్య, మమత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

కంటి వెలుగు ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని సికింద్రాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు పటిష్టంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగును ఎంపీపీ కుంచల విమలరాజు గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగామని గంగాధర్, ఉప సర్పంచ్ గంగామణి సంతోష్, మాజీ ఉప సర్పంచ్ అప్పల అరుణ్ కుమార్, వైద్యాధికారి డాక్టర్ నయన నేత్రవైద్య నిపుణులు, సూపర్వైజర్ సిద్దీఖ , డాక్టర్ ధనలక్ష్మీ, డాక్టర్ కరిమ్, బానుబీ, సుజిత, ఆశావర్కర్ వసంత, అనురాధ, అంగన్వాడిటీచర్ సవిత, కారోబార్ తరుణ్ పాల్గొన్నారు.

బాల్కొండ కృష్ణవేణి పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే



గ్రాడ్యుయేషన్‌డేలో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-(బాల్కొండ)ఆర్మూర్

మండల కేంద్రంలోని కష్ణవేణి ఉన్నత పాఠశాలలో గ్రాడ్యుయేషన్ - డే గురువారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ విజయ్ కరణ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రైమరీ స్థాయి. నుండి హైస్కూల్ స్థాయి వరకు విద్యార్థులు కష్టపడి చదవాలని అప్పుడే గ్రాడ్యుయేషన్ పట్టా పొందుతారని అన్నారు. గ్రాడ్యుయేషన్ పట్టాలను ఎలా పొందాలో వివరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బాను చందర్, ఆకుల- లక్ష్మణ్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సూపరింటెండెంట్‌కు టీటీజీడీఏ మద్దతు

అభినందించి అవార్డు అందజేసిన టిటిజిడీఏ బృందం

నవతెలంగాణ-కంఠేశ్వర్



నిజామాబాద్ జిల్లాలో రోగులకు ఎంతో చక్కగా నిజామాబాద్ జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలందిస్తూ జిజిహెచ్‌ను తీర్చిదిద్దిన సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమకు తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం (టిటిజిడిఏ) పూర్తి స్థాయి మద్దతు ఉంటుందని ప్రకటించారు.ఆరోగ్య శాఖా మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో అన్ని మెడికల్ కాలేజీలు, అనుబంధ ఆసుపత్రులు అభివృద్ధి పథంలో దూసుకెల్తున్నాయని డా.క్టర్ జలగం తిరుపతి రావు కొనియాడారు. నిజామాబాద్ ప్రభుత్వ అండగా ఉంటామని అభినందిస్తూ టిటిజిడీఏ బృందం తరఫున అవార్డును గురువారం అందజేశారు. నిజామాబాద్ జిజిహెచ్‌లో పేద రోగులకు ఎంతో మెరుగైన వైద్యం అందుతోందని టిటిజిడిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జలగం తిరుపతి రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కిరణ్ మాదాల, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గోపాల్ సింగ్, జిల్లా కోశాధికారి డాక్టర్ దినేష్ తెలిపారు.

విద్య, వైద్యం, ఐటీ రంగంలో చంద్రబాబుది కీలక పాత్ర

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

విద్య, వైద్యం, ఐటీ రంగంలోను కీలక పాత్ర పోషించిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడని దేగం యాదాగౌడ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలను గురువారం నిజామాబాద్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నిజామాబాద్ అర్బన్ కోఆర్డినేటర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా అధ్యక్షులు దేగామ్ యదగౌడ్ హాజరై మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయ చరిత్రలో తెలుగుదేశం పార్టీ కొత్త శకం లిఖించిందని, రాష్ట్ర అభివృద్ధిలో పేదల సంక్షేమం కోసం టిడిపి పార్టీ రాష్టంలో ప్రభుత్వం ఏర్పాటుచేసి చరిత్ర తిరిగ రాసిందని అన్నారు. ఆడవారికి ఆస్తిలో హక్కు భాగం కల్పించారని, రెండు రూపాయల కిలో బియ్యం, వృద్ధులకు 30 రూపాయల పెన్షన్, పక్కా గృహాల నిర్మాణం దేశానికే దారి చూపిందని గుర్తు చేశారు. డివిజన్లో వంద పడకల ఆసుపత్రి, మండల కేంద్రాల్లో ఆరోగ్య కేంద్రాల సొంత భవనాలు నిర్మించిన ఘనత తెలుగుదేశం పార్టీదే అని అన్నారు. ఐటీని అభివృద్ధి చేయడంలో హైదరాబాద్ రూపురేఖలు మార్చేందుకు చంద్రబాబు చేసిన కృషి ఓ అపురూప చరిత్ర అని చెన్నారు. ఇండోర్ అవుట్డోర్ స్టేడియంల నిర్మాణం, స్పోర్ట్స్ విలేజిలు ఏర్పాటు చేశారని అన్నారు. శంషాబాద్‌లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేసి దేశానికే గర్వంగా నిలిచిందని తెలిపారు. పాలమూరు జూరాల ప్రాజెక్టు ఏర్పాటుచేసి లక్షల ఎకరాలకు సాగునీటిని అందించారని అన్నారు. కార్యక్రమంలో కోయేడి నర్సింలు, ప్రతాప్ రెడ్డి, కల్లెడ గంగాధర్, అంబికా సత్యనారాయణ, లవంగ రాజు, శంకర్ ముదిరాజ్, నారా గౌడ్, నర్సయ్య, లక్ష్మి యాదవ్, రఫిక్, విజయ , తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థ పాలనతో

నింగినంటిన నిత్యావసరాల ధరలు

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి

నవతెలంగాణ-(బాల్కొండ)కమ్మర్‌పల్లి/మెండోర

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థత వల్లే నిత్యావసర వస్తువుల ధరలు నింగిని అంటాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అన్నారు. బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామంలో బాల్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన హాత్ సే హాత్ జోడో కార్యక్రమానికి మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ రాహుల్ గాంధీ భారత్ జూడో సందేశాన్ని వివరించారు. అనంతరం పని ప్రదేశానికి వెళ్లి ఉపాధి కూలీలతో ముచ్చటించారు. 15 సంవత్సరాల కింద ఉన్న కూలీనే ఈరోజు కూడా ఇస్తున్నారని, ఒకపక్క వస్తువులు ధరలు పెరుగుతుంటే కూలి ధరలు పెంచకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. ఒకపక్క పంటకు మద్దతు ధర ఇవ్వడంలో మరోపక్క నిత్యావసర వస్తువుల ధరలను నియం త్రణలో ఉంచడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమ య్యాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించే ప్రయత్నం చేస్తామని స్పష్టం చేశారు. గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే ఇస్తామని, రైతాంగానికి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఐదు లక్షల రూపాయలతో నిర్మిస్తామన్నారు. భూమిలేని జాబ్ కార్డు ఉన్న ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు వేణు రాజ్, నర్సింగ్ గౌడ్, అబ్దుల్ అలీమ్, చిట్టాపూర్ గ్రామస్తులు గంగాధర్, గంగమల్లు, ప్రవీణ్, ప్రసాద్, కే రాజేందర్, జి. రాజేందర్, పద్మారావు, దాసరి గంగాధర్, జి. రాజు, కే రవీందర్, బద్రి, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధికూలీలతో మాట్లాడుతున్న మానాల మోహన్‌రెడ్డి

మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసిన జర్నలిస్టు సంఘం నాయకులు



నవతెలంగాణ-మద్నూర్
మండలంలోని లచ్చన్ గ్రామానికి చెందిన బాన్సువాడ డివిజన్ దళిత జర్నలిస్టు సంఘం ఉపాధ్యక్షుడు మీరేవార్ సాయిలు ఆధ్వర్యంలో ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఆయన నివాసంలో గురువారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత జర్నలిస్టులకు దళిత బంధు పథకం అందేలా సహకరించాలని కోరారు.

చంద్రబాబునాయుడు 73వ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తాడ్వాయి
నారా చంద్రబాబునాయుడు 73వ జన్మదినం సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వ ర్యంలో మండలంలోని ఎర్రపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో తాడ్వాయి మండలాధ్యక్షులు కమ్మ రి రాజు గురువారం పండ్లు పంపిణీ చేశారు. మండల నాయకులు కురుమ దత్తయ్య, కమ్మరి దశరథ్, తెనుగు బాబు పాల్గొన్నారు.


పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

మద్నూర్‌లో ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు


మాట్లాడుతున్న అధికారి వినోద్

నవతెలంగాణ-మద్నూర్
ఈనెల 14న ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు ఈనెల 20 గురువారంతో ముగిశాయి. ముగింపు వారోత్సవాలు అగ్నిమాపక కేంద్ర కార్యాలయంలో అగ్నిమాపక అధికారి వినోద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి సర్పంచ్ సురేష్, ఉప సర్పంచ్ విట్టల్, బీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి రచ్చ కుశాల్, మండల తహసీల్దార్ అనిల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారి వినోద్ మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య

నవతెలంగాణ-దోమకొండ
కడుపునొప్పి భరించలేక పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన అంచనూరు గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. అంచనూరు గ్రామానికి చెందిన ఎంగాని అరుణ (23) గత కొంత కాలం నుంచి కడుపు నొప్పితో బాధపడుతోంది. ఆ బాధ భరించలేక పురుగుల మందు తాగింది. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడినుంచి మెరుగైన చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డి ఆసుపత్రికి తరలించగా అప్పటికే అరుణ మతి చెందింది. మతురాలి తండ్రి ఎంగాని రాజయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులకు వీడ్కోలు



వీడ్కోలు కార్యక్రమంలో విద్యార్థులు

నవతెలంగాణ-సదాశివనగర్
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల (మర్కల్) కామారెడ్డి యందు డిగ్రీ తతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల కోసం ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల సాంస్కతిక కార్యక్రమాలను నిర్వహించి బహుమతులు అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డా.వి.రాధిక, వైస్ ప్రిన్సిపాల్ పి.మాణిక్య రేఖ, కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ ఆర్.ఉదయిని, అధ్యాపక, అధ్యాపకేతర బందం, విద్యార్థులందరు పాల్గొన్నారు.

161వ జాతీయ రహదారి పరిశీలన

నవతెలంగాణ-మద్నూర్
మండలంలోని మేనూర్ గ్రామ సమీపంలో 161వ జాతీయ రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై బాన్సువాడ డి.ఎస్.పి జగన్నాథరెడ్డి బిచ్కుంద సీఐ కష్ణ, మద్నూర్ ఎస్సై కష్ణారెడ్డితో కలిసి గురువారం జాతీయ రహదారిని సందర్శించి పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నివారణకై తగు చర్యలు తీసుకోవడానికి పోలీస్ శాఖ నేషనల్ హైవే రోడ్డు ఇంజనీర్‌కు తగిన సలహాలు అందజేశారు.

'టైం, ప్లేస్' డిసైడ్ చేయండి



మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

నవతెలంగాణ-భిక్కనూర్
ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ కామారెడ్డి నియోజకవర్గం, భిక్కనూర్‌లో చేసిన అభివద్ధిని చర్చించడానికి బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని, అందుకోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు టైం, ప్లేస్ డిసైడ్ చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి అన్నారు. గురువారం భిక్కనూర్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ మాజీ మంత్రి షబ్బీర్ అలీని ఐదుసార్లు ప్రజలు ఓడించా రని, గంప గోవర్ధన్ నియోజక వర్గంలో చేస్తున్న అభివద్ధిని చూసి ప్రజలే గెలిపిస్తున్నారన్నారు. షబ్బీర్ అలీ ఓటమి భయంతోనే కుటుంబ సభ్యులను వెంటబెట్టుకుని తిరుగు తున్నారని, ఎవరి పాలనలో ఎవరు ఎంత అభివద్ధి చేశారో ప్రజలు చూస్తున్నారని అన్నారు. అభివద్ధిపై చర్చించడానికి బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు సిద్ధంగా ఉందని దమ్ముంటే చర్చకు రమ్మని సవాల్ విసిరారు. ఎంపీపీ గాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కష్ణ గౌడ్, భిక్కనూర్ పట్టణ సర్పంచ్ వేణు, మార్కెట్ కమిటీ చైర్మన్ భగవంతురెడ్డి, వైస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మల్లేశం, ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ అందే మహేందర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ భూంరెడ్డి, రాజాగౌడ్, భూమయ్య, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సాయిరెడ్డి పాల్గొన్నారు.

కంప్యూటర్ శిక్షణ కేంద్రం సందర్శించిన డిగ్రీ విద్యార్థులు

నవతెలంగాణ-బోధన్
బోధన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గురువారం బోధన్ పట్టణంలోని పాత బస్టాండ్‌లో గల ఎస్ఆర్ కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బోధిస్తున్న కంప్యూటర్ కోర్సులు, వాటి వివరాలు పై డైరెక్టర్ కృష్ణను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ కృష్ణప్రసాద్ విద్యార్థిని, విద్యార్థులకు కంప్యూటర్స్ డేమోక్లాసెస్ నిర్వహించారు.

డబుల్ ఇండ్లు ఎప్పుడిస్తరు..?

- పనులు పరిశీలించిన మాజీ మంత్రి
- పనులు పూర్తికాకపోవడంపై ఆగ్రహం

నవతెలంగాణ-బోధన్
నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఎప్పుడిస్తారని మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి ప్రశ్నించారు. మండలంలోని అమ్దాపూర్ గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో కొన్ని గదులకు తలుపులు లేకపోవడం, కిటికీలు లేకపోవడంతో పరిశీలించి ఇంజనీర్ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏడు సంవత్సరాల నుండి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కడుతూనే ఉందని, దానికి రంగులు వేస్తూ మురిపిస్తున్నారు కానీ లబ్దిదారులకు అందించడం లేదని అన్నారు. బీదవారు ఇండ్లు లేక ఇబ్బంది పడుతున్నా పంపిణీ చేయడం లేదన్నారు. ప్రస్తుతం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో లీకేజీలు అవుతున్నా, తలుపులు, కిటికీలు, ఫ్లోరింగ్ సక్రమంగా లేవని పైపై మెరుగులతో రంగులు వేసి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఈ పనులు మొత్తం లక్షల ఖర్చు పెట్టి చేసిన అంత అవినీతిమయంగా మారిందని, ప్రజలకు ఎలాంటి ఫలితం లేకుండా ఉందని అన్నారు. అసంపూర్తిగా ఉన్న పనులను నెల రోజుల్లో మరమ్మతులు చేసి లబ్దిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. పనులను పరిశీలించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇంజనీరింగ్ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కనీసం బాత్రూంలో కనెక్షన్ ఇవ్వలేదని, ఫ్లోరింగ్ చేయలేదని మండిపడ్డారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు గంగాశంకర్, అల్లె రమేష్ తదితరులున్నారు.


మాట్లాడుతున్న మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి

కల్యాణలక్ష్మి చెక్కు పంపిణీ

నవతెలంగాణ-బిచ్కుంద
మండలంలోని పెద్దదేవాడ గ్రామానికి చెందిన మేస్త్రి మొగులవ్వ తుకారాం దంపతులకు మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ అశోక్ పటేల్ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కును పంపిణీ చేశారు. అనంతరం ఎంపీపీ అశోక్ పటేల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి లబ్ధి చేకూరుస్తున్నారని కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి సంక్షేమ పథకాల ద్వారా పేదింటి ఆడపిల్లల పెళ్లిలకు వారి తల్లిదండ్రులకు ఆర్థిక సాయం అందజేసి ఆదుకుంటున్నారన్నారు. ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లికార్జున్ పటేల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటరావు దేశాయ్, సర్పంచ్ శివానందప్పా, ఉపసర్పంచ్ నీలి రాజు, మానిక్ పటేల్, సురేష్ ఉన్నారు.


చెక్కు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

అంబేద్కర్ ఆశయ సాధనకు గౌతమ్ కృషి

నవతెలంగాణ-బోధన్
భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయుడని.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు గైని గౌతమ్ నిరంతరం కృషి చేస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, చిట్టెపు కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివసాయి పటేల్ అన్నారు. గురువారం పెంటాఖుర్ద్ గ్రామంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో అంబేద్కర్, గౌతమబుద్ధుని చిత్రపటాలతో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో ప్రముఖులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తున్న గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గౌతమ్‌కుమార్‌ను గ్రామ యువకులు ఆదర్శంగా తీ సుకోవాలన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా యువకులలో మార్పు వచ్చినప్పుడే ఆయనకు ఘన నివాళులు అర్పించినట్టు ఉంటుందని పేర్కొన్నారు. గౌతమ్ కుమార్‌ను పెద్దలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు వీరన్న పటేల్, శ్రీనివాసరావు, ఎన్డీసీసీబీ డైరెక్టర్ గిర్ధావార్ గంగారెడ్డి, బోధన్ ఏఎంసీ చైర్మన్ విఆర్.దేశాయ్, ఏఎంసి వైస్ చైర్మన్ సాలురా షకీల్, మండల ప్రధాన కార్యదర్శి సిర్ప సుదర్శన్, విశ్రాంత ఎంఈఓ శంకర్, పిఎసిఎస్ చైర్మన్ అమర్నాథ్ బాబు, అంబేద్కర్ సంఘం సభ్యులు భీమేష్, శ్రీనివాస్, సాయిలు, వెంకటేష్, గంగాధర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


గౌతమ్‌ను సన్మానిస్తున్న నాయకులు

కంటి వెలుగు శిబిరాలు ప్రారంభం

నవతెలంగాణ-సదాశివనగర్/మద్నూర్
మండలంలోని తిర్మన్‌పల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ గైని అనసూయ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు బొల్లిపల్లి మహేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ కమిలి నర్సింలు, సర్పంచ్ బాల్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ వఢ్ల రాజేందర్, ఎంపీటీసీ భైరవరెడ్డి, ఉప సర్పంచ్ గడ్డమిది ప్రసాద్, ఎస్ఎంసీ చైర్మన్ మధుసూధన్, నాయకులు సంజీవ్ రెడ్డి, గున సంతోష్, పైడి బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సంగారెడ్డి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

షేకాపూర్‌లో కంటి వెలుగు ప్రారంభం..
మద్నూర్ :
మండలంలోని షేకాపూర్ గ్రామంలో శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆ గ్రామ సర్పంచ్ ఎంకే పటేల్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఎంకే పటేల్ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గౌతమ్, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, గ్రామపెద్దలు, కంటి వెలుగు ఆరోగ్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.


సదాశివనగర్ : కంటి వెలుగు ప్రారంభిస్తున్న ఎంపీపీ

అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూములు కేటాయించాలి

- ఎడపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-ఎడపల్లి
అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూములు కేటాయించాలని ఎడపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ ఆధ్వ ర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. అనం తరం డిప్యూటీ తహసీల్దార్ నారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎడపల్లి మం డల కార్యదర్శి గుమ్ముల గంగాధర్, తెలంగాణ ప్రగ తిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరేందర్ మాట్లాడారు. మం డల నాయకులు బండారి లక్ష్మణ్, రవి, మల్లేష్, షేక్ నసీర్, సుదర్శన్, వైద్యనాథ్, ఎర్రన్న పాల్గొన్నారు.

స్పీకర్‌ను కలిసిన చందూర్ ఎంపీపీ

నవతెలంగాణ-వర్ని
చందూర్ ఎంపీపీ లావణ్య రామ్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో గురువారం తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డిని మర్యా దపూర్వకంగా కలిసి స్పీకర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానించారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరిన లావణ్య రామ్‌రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులను, కార్యకర్తలను పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆహ్వానిస్తూ అభినందించారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి మండల స్థాయిలో పనిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మూడు అంబర్ సింగ్, చందూర్ సర్పంచ్ కర్థం సాయిరెడ్డి, లక్ష్మాపూర్ సర్పంచ్ సత్యనారాయణ, పిఎసిఎస్ చైర్మన్ అశోక్, గన్‌పూర్ సర్పంచ్ దాసరి గంగారం, సలీం, సీనియర్ నాయకులు దుర్గి పోశెట్టి, సుధాకర్ పలు గ్రామాల కార్యకర్తలు తదితరులున్నారు.


స్పీకర్‌తో ఎంపీపీ

బోధన్‌లో శివనామ సప్తాహ ప్రారంభం

నవతెలంగాణ-బోధన్
వీరశైవ లింగాయత్ సమాజ్ బోధన్ వారి ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని శివాలయంలో 18వ అఖండ శివనామ సప్తహను గురువారం ప్రారంభించారు. 20వ తేదీ నుంచి 27వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ప్రజలందరు సుభిక్షంగా, సంతోషాలతో ఉండాలని ఈ సప్త కార్యక్రమం నిర్వహించనున్నట్టు మతపెద్దలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్వరరావు దేశాయ్, సిద్ధి లింగప్ప, స్వామీజీ, మల్లికార్జునప్ప, పట్టణ వీరశైవ జంగమ లింగాయత్ సమాజ అధ్యక్షులు నర్సింగ్ అప్ప, లక్ష్మణరావు పటేల్, ప్రధాన కార్యదర్శులు శంకరప్ప, గంగారం, ప్రతినిధులు భీంరావు పటేల్, పొడయ్య రాజేందర్ అప్ప, యాదవ్ రావు పటేల్, విఠల్ అప్ప, పురాణే దిలీప్ కుమార్, ప్రభు అప్ప, శివాలయం చైర్మన్ బీర్వార్ శంకర్ పాల్గొన్నారు.

ముస్లింలకు దుస్తులు పంపిణీ


పంపిణీ చేసిన దుస్తులతో ముస్లింలు

నవతెలంగాణ-తాడ్వాయి
కృష్ణాజివాడి, తాడ్వాయిలో ముస్లింలకు గురువారం దుస్తులు పంపిణీ చేశారు. తాడ్వాయి గ్రామ సర్పంచ్ బండారి సంజీవులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులగం సాయి రెడ్డి, తాడ్వాయి సొసైటీ చైర్మన్ నల్లవెల్లి కపిల్ రెడ్డి, కృష్ణాజివాడి సర్పంచ్ భూషణం, ఉప సర్పంచ్ తిరుపతిరెడ్డి, తహసీల్దార్ వెంకటేష్, రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

కరాటేతో రక్షణ


కరాటే దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-వర్ని
కరాటేతో విద్యార్థినీలకు రక్షణ ఉంటుందని కరాటే మాస్టర్ అశోక్ రోడే అన్నారు. గురువారం మండలంలోని ఉమ్మాపూర్ గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థినీలకు ఆత్మ రక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వీయం రక్షణలో భాగంగా విద్యార్థులకు ఉచితంగా కరాటే శిక్షణనిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు మున్సిపాలిటీ ఉద్యోగి మాదారే రవి విద్యార్థినిలకు కరాటే దుస్తులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో పురుషుల నుంచి మహిళలకు రక్షణ కావాలంటే చిన్న వయసు నుంచే బాలికలు ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని తెలిపారు. సమాజంలో మహిళ పాత్ర ఇంట్లో ప్రాధాన్యమైందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గంగాధర్, ప్రధాన ఉపాధ్యాయులు ఎస్.రాములు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న ఏఈవో

నవతెలంగాణ-నసురుల్లాబాద్
తేమ శాతం, ఇతర నాణ్యతా ప్రమాణాలు, రవాణా సౌకర్యం తదితరాల అంశాలపై రైతులకు బీర్కూర్ వ్యవసాయ శాఖ ఏఈఓ శ్రావణ్ కుమార్ అవగాహన కల్పించారు. గురువారం బీర్కూర్ మండల కేంద్రంలోని మార్కెట్ గిడ్డంగుల వద్ద, పలు ధాన్యం కల్లాల వద్దకు ఏఈఓ వెళ్లి తేమ శాతంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు. అదే విధంగా రైతులు తాము పండించిన ధాన్యానికి సంబంధించిన తేమ శాతం 17శాతానికి మించి ఉండొద్దని రైతులకు వివరించారు. వీరి వెంట రైతులు తదితరులు ఉన్నారు.

వడ్లు రోడ్లపై ఆరబెట్టకుండా పోలీసులకు సహకరించాలి

నవతెలంగాణ-భిక్కనూర్
భిక్కనూర్ మండలంలో రైతులు పండించిన వడ్లను రోడ్లపై ఆరబెట్టకుండా పోలీసులకు సహకరించాలని ఎస్సై ఆనంద్ గౌడ్ కోరారు. ప్రస్తుతం వడ్ల సీజన్ ప్రారంభమైనందున రైతులు రోడ్లపై వడ్లను ఆరబోయడం కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని, నిబంధనలను అతిక్రమించి ఎవరైనా రోడ్లపై వడ్లను ఆరబెడితే జరిమానా విధించడంతో పాటు కేసు నమోదు చేయనున్నట్టు హెచ్చరించారు. గతంలో భిక్కనూర్ పట్టణంలోని చర్చి సమీపంలో రోడ్డుపై వడ్లను ఆరబోయడం కారణంగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తి మరణించాడని, వడ్లు రోడ్లపై ఆరబెట్టిన రైతు వద్ద జరిమానా విధించి కేసు నమోదు చేసినట్టు తెలిపారు. రైతులు పండించిన వడ్లను కళ్ళలలో, సీసీ రోడ్లపై, వాహనదారులకు రహదారిని వదిలిపెట్టి ఆరబెట్టుకోవాలని, 44వ జాతీయ రహదారిపై, గ్రామాలకు వెళ్లే బిటి రహదారులపై వడ్లను ఆరబెడితే కేసు నమోదు చేస్తామని తెలిపారు.

కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్‌కు సన్మానం



నవతెలంగాణ-ఏర్గట్ల

మండలకేంద్రంలో విధులు నిర్వహించి బదిలీపై నిజమాబాద్ త్రీ టౌన్‌కు వెళ్తున్న షాద్రాక్ ను, వేల్పూర్ పోలీస్ స్టేషన్ కు వెళ్తున్న కానిస్టేబుల్ విజయ్‌ని ఎస్సై రాజు, భీంగల్ సీఐ వెంకటేశ్వర్లు గురువారం శాలువా కప్పి సన్మానించారు. వారు అందించిన సేవలను కొనియాడారు. ముమ్ముందు కూడా ప్రజలకు ఇలానే గొప్పగా సేవలందించాలని కోరారు. కార్యక్రమంలో ఏర్గట్ల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పలుకార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల లోక కల్యాణార్థం శ్రీ కృష్ణ పీఠాధిపతి శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి వారి విశ్వ మంగళ శాసనములతో నిర్వహిస్తున్న ఆయుత చండి అతిరుద్రం-పూర్ణ హుంతి కార్యక్రమంలో గురువారం పాల్గొన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతూ కిరణ్ ,నుడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,మాజీ మేయర్ ఆకుల సుజాత బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఆధునిక సదుపాయాలతో వైకుంఠ ధామాలు

ఆధునిక సదుపాయాలతో నిర్మిస్తున్న అర్సపల్లి దుబ్బా వైకుంఠ ధామం పనులని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల గురువారం పరిశీలించారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను కాంట్రాక్టర్లని ఆదేశించారు. వైకుంఠదామాల్లో చెట్లు పెంచాలని, వాటి నిర్వహణకు ప్రణాళిక చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

యూనివర్సిటీని గాడిలో పెడుతా..

- ఆ150 మంది ఇక ఇంటికే
- రిజిస్ట్రార్ ఎం.యాదగిరి భాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీని గాడిలో పెట్టేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ యాదగిరి స్పష్టం చేశారు. టీయూ పరిపాలన భవనంలోని రిజిస్ట్రార్ చాంబర్లో ఆయన విలేకరులతో మాట్లాడారు. బుధవారం హైదరాబాద్‌లోని రూస భవనంలో జరిగిన ఈసి పాలకవర్గ సమావేశంలో చర్చించిన అంశాలను ఆయన ప్రస్తావించారు. పాలక మండలి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ యాదగిరి బాధ్యతలను స్వీకరించానన్నారు. ఈసీలో తీర్మానించిన అంశాలను అమలు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా ఈసీ అనుమతి లేకుండా డెలీ వైస్ కింద నియమించిన సిబ్బందిని విధులకు శుక్రవారం నుంచి రావద్దని ఆదేశించినట్లు రిజిస్ట్రార్ తెలిపారు. పార్ట్టైం, అక్రమ అవుట్ సోర్సింగ్, పదోన్నతులను, సీఏఎస్ పదోన్నతులను రద్దు చేస్తున్నామన్నారు. వచ్చే ఈసీ సమావేశంలో అనుమతి తీసుకుని పదోన్నతుల నోటిఫికేషన్ వేస్తామన్నారు. ఈసీ అంచనా మేరకు ఏర్పాటు చేసిన ఐదుగురు కమిటీ సభ్యుల అద్వర్యంలో త్వరలో విచారణ చేపడుతామన్నారు. 2021నవంబర్ 27 తర్వాత యూనివర్సిటీలో జరిగిన కొనుగోళ్ళు, చెల్లింపులు, నియామకాలు, పదోన్నతులు, నిధుల దుర్వినియోగంపై ఈ కమిటీ బందం విచారణ జరుపుతుందన్నారు. నిధుల దుర్వినియోగంపై వాస్తవాలు నిగ్గు తేలితే బాధ్యుల నుంచి నిధులను రికవరీ చేస్తామన్నారు.

ఆ 150 మంది ఇక ఇంటికే

మూడునాళ్ల ముచ్చటేనా

తెలంగాణ యూనివర్సిటీ లో దినసరి వేతనం కింద వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ గుప్తాకు ముడుపులు అందజేసిన డేలీవైజ్ సిబ్బంది ఆ 150 మంది ఇక ఇంటి దారి పట్టానున్నారు. శుక్రవారం నుంచి విధులకు హాజరు కావద్దని రిజిస్ట్రార్ సూచించిన నేపథ్యంలో టియులో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డు నుంచి మొదలుకొని స్కావెంజర్, అటెండర్లు అశలు అడియాసలయ్యాయి. ఇది వరకే టీయూలో దినసరి వేతనంతో పని చేస్తున్న సిబ్బందికి రెండు నెలల వేతనం, మరికొందరికి నెల రోజుల వేతనంను యూనివర్సిటీ అధికారులు అందజేశారు. పూర్తికాలం యూనివర్సిటీలోనే పని చేస్తామన్న నమ్మకంతో అప్పులు చేసి కొందరు వీసీకి ముడుపులు ఇస్తే మూడు నెలల్లో వారి మురిపం తీరినట్లయింది.

పలు విభాగాలను సందర్శించిన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ యాదగిరి..


మాట్లాడుతున్న రిజిస్ట్రార్ యాదగిరి

తెలంగాణ యూనివర్సిటీ లోని పరిపాలన భవనంలో గురువారం బాధ్యతలు స్వీకరించిన యాదగిరి పలు విభాగాలను ఆకస్మికంగా సందర్శించారు. సిబ్బంది వివరాలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-కంఠేశ్వర్

2023- 2024 విద్యా సంవత్సరానికి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (బేగంపేట్, రామాంతపూర్ నందు ఒకటో తరగతి ఇంగ్లీషు మీడియం నందు మాత్రమే ప్రవేశానికి షెడ్యూల్డ్ తెగల వారు (ఎస్‌టి) (3) బాలురు, (3) బాలికలకు మొత్తం ఆరు సీట్లకు గాను దరఖాస్తులు కోరుతున్నామని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నిజామాబాద్ నాగోరావ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ఫారాలు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము, నిజామాబాద్ నుండి ఉచితంగా పొందవచ్చును. దరఖాస్తు చేయు బాల బాలికలు తేది: 01-01-2017 నుండి 31-12-2017 లోపల జన్మించి ఉండవలెను వయస్సు (5) సం. నిండి (6) సం. లలోపు ఉండవలెనని తెలిపారు. దరఖాస్తు చేయు బాల,బాలికల తల్లిదండ్రుల సంవత్సర ఆదాయం రూ. 1,50వేలు గ్రామీణ ప్రాంతం (రూరల్) వారికి రూ. 1,50వేల పట్టణ ప్రాంతం (అర్బన్) వారికి రూ. 2లక్షలు మించి ఉండొద్దని తెలిపారు. దరఖాస్తు ఫారాలు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జిల్లా సమీకృత కార్యాలయాలు నిజామాబాద్‌లో ఈనెల 29 లోపు సమర్పించాలని పేర్కొన్నారు. కలెక్టరు సమక్షంలో ఎస్‌టి విద్యార్థులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేస్తారని తెలిపారు. వివరాలకు మొబైల్ నెం. 9398938771 ను సంప్రదించాలని పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యంపై ఫిర్యాదు


కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్త చేస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ -నవీపేట్

ప్రభుత్వ జిల్లా జనరల్ ఆస్పత్రి నిర్లక్ష్యంపై నిర్లక్ష్యంపై మాజీ ఉపసర్పంచ్ తెడ్డు పోశెట్టి, సాయి ప్రసాద్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు గురువారం కలెక్టర్ కార్యాలయంలో కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ మీడియాతో మాట్లాడారు. బుధవారం సాయంత్రం నవీపేట్ మండల కేంద్రానికి చెందిన సాయి ప్రసాద్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా 108లో జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించగా వైద్యులు పట్టించుకోకపోవడంతో సాయి ప్రసాద్ మిత్రులు ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లాల్సి వచ్చిందని అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లా కలెక్టర్ స్పందించి వైద్యుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు సూరిబాబు, హరినాం సింగ్, సాయికుమార్, లింగోజీ, సాయి ప్రసాద్ మిత్రబృందం పాల్గొన్నారు.

కబ్జాదారులకు నోటీసులు అందజేత

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణం లోని కోటార్మూర్ లోని 63వ జాతీయ రహదారి పక్కనగల నిజాంసాగర్ కాలువ స్థలాన్ని ఆక్రమణ చేసుకున్న కబ్జాదారులకు తహసిల్దార్ వేణుగోపాల్ గౌడ్ నోటీసులు జారీ చేయడంతో గురువారం వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. కలెక్టర్ ఆదేశాల మేరకు సర్వే ల్యాండ్ ఏడి సర్వే చేసి 63వ జాతీయ రహదారి పక్కన నిజాంసాగర్ కాలువ స్థలం ఉన్నట్లు గుర్తించి హద్దులు పాతారు. ఈ హద్దులు పాతిన కాలువ స్థలంలో బొగడమీది పెద్ద భాజన్న ఒక ఎకరం 36 గుంటలు కబ్జాలో ఉన్నట్లు స్పష్టం కావడంతో నీటిపారుల శాఖ అధికారుల సూచనతో రెవెన్యూ అధికారులు నోటీసులను అందజేశారు. అదేవిధంగా గుండు సాయన్న, కొట్టాల గంగాధర్ ప్లాట్ నెంబర్ 18లో 60 గజాలు, ప్లాట్ నెంబర్ 19 లో 350 గజాలు, ప్లాట్ నెంబర్ 20లో 160 గజాలు, ప్లాట్ నెంబర్ 21లో 160 గజాలు, ప్లాట్ నెంబర్ 22లో 120 గజాల కాలువ స్థలాన్ని ఆక్రమించి కబ్జాలో ఉన్నట్లు నోటీసులో పేర్కొన్నారు. గుండు సాయన్న, కొట్టాల గంగాధర్ కలిసి 750 గజాల స్థలం కబ్జా చేసుకున్నట్లు తెలిపారు. మట్ట శ్రీనివాస్ అనే వ్యక్తి నిజాంసాగర్ కాలువ స్థలంలో 9 మీటర్లు (27 గజాలు) ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మించారని నోటీసులో పేర్కొన్నారు. కాల్వకు సంబంధించిన స్థలాన్ని కబ్జా చేసుకున్నట్లు నలుగురికి ఇచ్చిన నోటీసులో వివరించారు.

స్వచ్ఛ భారత్ మిషన్ ప్రోగ్రాం-2పై అవగాహన


మాట్లాడుతున్న సర్పంచుల ఫోరం అధ్యక్షులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కుంచాల విమల అధ్యక్షతన స్వచ్ఛ భారత్ మిషన్ ప్రోగ్రాం గురువారం నిర్వహించారు. ఐకెపి కమ్యూనిటీ కోఆర్డినేటర్లకు, పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు వివోఏలకు మండల స్థాయిలో జిల్లా స్వచ్ఛభారత్ మిషన్ ప్రోగ్రాం అధికారులు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపిపి కుంచాల విమల మాట్లాడుతూ ఎదుటివారిని చూసి పరిశుభ్రత నేర్చుకోవాలని ఎదుటివారిని చూసి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, మన రాష్ట్రాన్ని దేశాన్ని ఆరోగ్య దేశంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమం ఈనెల 20 నుంచి 22 వరకు కొనసాగుతుందని, ప్రతి ఒక్క అధికారి స్వచ్ఛభారత్‌పై శిక్షణ పొంది గ్రామస్థాయిలో అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో జక్రాన్‌పల్లి ఎంపీడీవో లక్ష్మణ్, బాల్కొండ ఎంపీడీవో సంతోష్, స్వచ్ఛభారత్ జిల్లా అధికారులు రాజు, ఎడపల్లి ఎంపీఓ సుభాష్ చంద్రబోస్ , టెక్నికల్ అసిస్టెంట్ రాంబాబు ఏపీవో రవి, ఏపిఎం రవీందర్ రెడ్డి, ఎంపీటీసీలు పాల్గొన్నారు

ఆయుత చండీయాగానికి 10 లక్షల విరాళం


విరాళం అందజేస్తున్న ధన్‌పాల్ సూర్యనారాయణ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

గత 16 రోజుల నుంచి నిజామాబాద్ నగరంలో నిర్వహిస్తున్న ఆయుధ చండీయాగం లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గురువారం రూ. 10 లక్షల విరాళం అందజేశారు. ఈ యాగానికి ధన్పాల్ లక్ష్మీబాయి విట్టల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విరాళం అందజేశారు. నిజామాబాద్ ప్రజల కోసం ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నాను అని అన్నారు. ప్రజల మేలుకొసం జరిగే ప్రతీ కార్యక్రమంలో సహాయ సహకారాలు అందిస్తానాని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న స్వామీజీ మాట్లాడుతూ సూర్యనారాయణ అడగగానే 10 లక్షల రూపాయలు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు . ఈ సందర్భంగా స్వామీజీ, సూర్యనారాయణకి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, కార్పొరేటర్లు బూరుగుల ఇందిర, మాస్టర్ శంకర్, ఎర్రం సుధీర్, మెట్టు విజయ్, ఇప్పకాయల కిషోర్, ఇల్లందుల ప్రభాకర్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ప్రాంతీయ గ్రంథాలయాన్ని పట్టించుకునే నాథుడే లేడు

ఎన్ఎస్‌యూ జిల్లా అధ్యక్షులు వేణురాజ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రాంతీయ గ్రంథాలయంలో విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఖాళీగా ఉన్న గదులను తెరవడంతోపాటు మౌలిక వసతులు మెరుగుపరచాలని కోరుతూ ఎన్ఎస్‌యూఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరద బట్టు వేణురాజ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రశాంత్ కి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వేణురాజ్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో ఉన్న ప్రాంతీయ గ్రంథాలయంలో మౌలిక వసతులు కొరత వల్ల విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. మౌలిక వసతులు కొరత గ్రంథాలయాన్ని వేధిస్తోందని తెలిపారు. తక్షణమే జిల్లా కలెక్టర్, గ్రంథాలయ శాఖ అధికారులు ప్రాంతీయ గ్రంథాలయాన్ని సందర్శించి గ్రంథాలయంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రంథాలయంలో మూడు గదులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటికి తాళాలు వేసి ఉంచుతున్నారని, గ్రంథాలయ పరిమితికి మించి విద్యార్థుల సంఖ్య పెరుగుతుండడంతో కూర్చోవడానికి స్థలం లేక గ్రంథాలయ ఆవరణలో చెట్ల కింద కూర్చొని చదువుకుంటున్నారని వాపోయారు. కుర్చీలు, టేబుల్లు కూడా సరిగా లేవని, తక్షణమే నూతన ఫర్నీచర్ కొనుగోలు చేయాలని తెలిపారు. పోటీ పరీక్షలకు పుస్తకాలు కూడా పూర్తిస్థాయిలో అందుబాటులో లేవని, కొన్ని సంవత్సరాల క్రితం వచ్చిన పుస్తకాలే ఉన్నాయని, నూతన సిలబస్ ప్రకారం పుస్తకాలను తెప్పించాలని కోరారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నడవాల్సిన లైబ్రరీ ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు. చల్లని తాగునీరు ఏర్పాటు చేయడంతో పాటు నిరంతర వైఫై ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో. ఎన్ ఎస్ యు ఐ నాయకులు నిఖిల్ రెడ్డి,మన్నెం సతీష్, బుచ్చిబాబు,రాజేష్,మోహన్, ప్రశాంత్,రాజేశ్వర్,శేఖర్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

31 వరకు పెండింగ్ నిధులను విడుదల చేయండి

- జిల్లా సర్పంచుల ఫోరం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఈనెల 31 వరకు పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేసి సర్పంచుల సమస్యలను పరిష్కరించాలని సర్పంచుల ఫోరం అధ్యక్షులు అసోల్ల శ్రీనివాస్ కోరారు. గ్రామాలలో సంవత్సరాల నుండి నిధులు లేక సర్పంచులు పరేషాన్ అవుతున్నామని, నిధులేమో అసలే ఇవ్వడం లేదని అన్నారు. ఉన్న నిధులు కాస్తా ఫ్రీజింగ్ చేస్తున్నారని, పెండింగ్ నిధులు విడుదల చేసి సర్పంచుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సర్పంచుల ఫోరం అధ్యక్షులు అసోల్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో సర్పంచ్ లు గురువారం కలెక్టర్ కార్యాలయానికి తరలి వచ్చి కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు ఫైనాన్స్ కమిషన్ ప్రకారం ఎన్ని నిధులు రావాలో రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. 2019- 2020 లో వచ్చిన నిధులతో పోలిస్తే 2020-2021, 2021-22 2022-23 వార్షిక సంవత్సరాలకు 60 శాతం మాత్రమే నిధులు వస్తున్నాయని తెలిపారు. గ్రామ పంచాయతీకి సకాలంలో సిఎఫ్సి, ఎస్ఎఫ్సి నిధులు రాకపోవడం, దానికి తోడు వచ్చిన నిధులకు ఫ్రీజింగ్ అంటే చెక్కులు దాదాపు ఆరు నెలలైనా చెక్కులు పాస్ కాలేదని తెలిపారు. అధికారుల ఒత్తిడితో తెలంగాణ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేశాం అని, వాటి బిల్లులు కూడా ఇప్పటివరకు రాలేదని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామ పంచాయతీకి వచ్చిన నిధులతో కరెంటు బిల్లులు కట్టడం, కార్మికుల జీతాలు చెల్లించడం, ట్రాక్టర్ ఈఎంఐ చెల్లించడం, ట్రాక్టర్ నిర్వహణ, డిజిల్ పోయించటానికి ఖర్చు అవుతున్నాయని, వాటన్నింటిని చెల్లించగా గ్రామంలో హారితహారం ప్రోగ్రాంలో చెట్లకు ట్రీ గార్డులు, కట్టెలకు నిధులు సరిపోవట్లేదనీ బాధను వెలిబుచ్చారు. గ్రామ పంచాయతీ లో ఏ పని చెద్దామన్నను నిధులు లేవని, అందుకు గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు అందించి సహకరించాలని కోరారు. సకాలంలో నిధులు రాక గ్రామంలో మౌలిక వసతులు కల్పించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈనెల 31 వరకు పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేసి సర్పంచుల సమస్యలను పరిష్కరించాలని లేనియెడల మే 1 నుంచి ముందస్తు కార్యాచరణను రూపొందిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఉపాధ్యక్షులు రాజారెడ్డి, పోశెట్టి, సత్తిబాబు, జనరల్ సెక్రెటరీ ఎడ్ల రాజేశ్వర్ రెడ్డి, సెక్రటరీలు శంకర్ గౌడ్, తోట శంకర్, సత్యనారాయణ తదితర గ్రామ సర్పంచులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సర్పంచుల ఫోరం అధ్యక్షులు

మత సామరస్యం వెల్లివిరిసేలా రంజాన్ వేడుకలు

- 25 మందికి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రాష్ట్ర ప్రభుత్వం తరఫున పేద ముస్లింలకు రంజాన్ గిఫ్ట్ ప్యాక్‌లను గురువారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా యువ నాయకులు, జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు, జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు, ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్మోహన్ అందజేశారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి జగన్మోహన్ మాట్లాడుతూ మత సామరస్యం వెల్లివిరిసే విధంగా రంజాన్ వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశంలో సెక్యులర్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కటే అని తెలిపారు.


రంజాన్ తోఫాలు అందజేస్తున్న బాజిరెడ్డి జగన్

రంజాన్‌లో ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి కేసీఆర్ ఇఫ్తార్ దవాత్ ఇస్తున్నారని ఆయన గుర్తు చేశారు. పేద ముస్లింలకు రంజాన్ గిఫ్ట్ ప్యాక్‌లు కూడా అందిస్తున్నారని, దానిలో భాగంగానే ముస్లిం సోదరులు రంజాన్ తోఫలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలానికి చెందిన 25 మందికి రూ. 25లక్షల 2,900 రూపాయల షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి దాసరి ఇందిరా లక్ష్మీ నర్సయ్య, మండల పార్టీ అధ్యక్షులు చింత శ్రీనివాస్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నారాయణరెడ్డి, మహిళ అధ్యక్షులు గీతా, మాజీ మండల అధ్యక్షులు శక్కరి కొండ కృష్ణ ,కో ఆప్షన్ సభ్యులు షేక్ నయీమ్, బాబు బాయి, మైనార్టీ అధ్యక్షులు ఎండి శాదుల్లా, సెక్రెటరీ షేర్ ఖాన్, మండల యూత్ అధ్యక్షులు అమీర్ ఖాన్ పాల్గొన్నారు.

గోవూర్ మల్లయ్య మార్గంలో నడిచినప్పుడే నిజమైన నివాళి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఒగ్గు కళాకారుడు, అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ నాయకుడు కామ్రేడ్ గోవూర్ మల్లయ్య మార్గంలో నడిచినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య అన్నారు. గోవూర్ మల్లయ్య 2 వ వర్ధంతి అర్సపల్లిలో నూతన పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో నిజాంసాగర్ ఆయకట్టు రక్షణ పోరాటంలో మల్లయ్య ముందున్నాడని, చెరుకు రైతులకు మద్దతు ధరలు ఇవ్వాలని, ఎన్సీఎస్ఎఫ్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా చేసిన పోరాటంలో మల్లయ్య ఉన్నాడని, ముఖ్యంగా అర్సపల్లి గ్రామాభివృద్ధి కోసం పరితపించేవడాని అన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని వాటికి వ్యతిరేకంగా మల్లయ్య ఉద్యమ స్ఫూర్తితో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) డివిజన్ అధ్యక్షులు నాయక్వాడ్ నర్సయ్య , అర్సపల్లి కుల పెద్దలు చెగంటి గంగాధర్, రాజన్న, సిర్ప లింగం, దిగంబర్, ఏఐకెఎంఎస్ నాయకులు సాయి రెడ్డి, సాయిలు, గోపాల్, న్యూ డెమోక్రసీ నాయకులు నీలం సాయిబాబా, పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గౌతమ్,జన్నారపు రాజేశ్వర్, మల్లయ్య కుమారుడు క్రాంతి కుమార్, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

అనుమతిలేని ఇంటి నిర్మాణాన్ని పరిశీలించిన డీఎల్పీఓ

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని అంకాపూర్ గ్రామంలోని 63వ జాతీయ రహదారి పక్కన అనుమతికి విరుద్ధంగా నిర్మించిన కట్టడాన్ని డివిజనల్ పంచాయతీ అధికారి (డిఎల్‌పిఓ) శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. అంకాపూర్‌లో గ్రామపంచాయతీ అనుమతికి విరుద్ధంగా నిర్మాణాలు చేశారు. జిపి అనుమతి ప్రకారం గ్రౌండ్ లెవెల్, మొదటి అంతస్తులో ఇంటి నిర్మాణం చేపట్టాలి. గ్రౌండ్ లెవెల్ లో ఇంటి నిర్మాణానికి అనుమతి తీసుకొని 8 మడిగేలు నిర్మించిన వాటిని డిఎల్ పిఓ పరిశీలించారు. అనుమతి లేకుండా రెండవ, మూడవ అంతస్తులను నిర్మాణం చేయగా పరిశీలించారు. 275 గజాలలో ఇంటి నిర్మాణానికి అనుమతి తీసుకొని కమర్షియల్ మడిగెలను నిర్మించగా పరిశీలించారు. కలెక్టర్, డిపిఓ లకు నివేదికను పంపిస్తానని ఆయన చెప్పారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీవో శ్రీనివాస్, ఉపసర్పంచ్ మచ్చర్ల కిషోర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి హారిక తదితరులు పాల్గొన్నారు.


నిర్మాణాన్ని పరిశీలిస్తున్న డీఎల్‌పీవో

సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని రెంజర్ల గ్రామంలో ఎన్ఆర్ ఈజీఎస్ నిధులు రూ.5 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించబోతున్న సీసీ రోడ్డు పనులను గురువారం సర్పంచ్ ఆకుల రాజేశ్వర్ వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్నతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆకుల రాజేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు దర్శనం ఇస్తున్నట్లు గుర్తుచేశారు. పల్లెల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ నిధులు మంజూరు చేస్తూ అహర్నిశలు పాటుపడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల రాజేశ్వర్, వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..


పనులను ప్రారంభించిన ఎంపీపీ, సర్పంచ్

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ


చెక్కులు పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలో ని లబ్ధిదారులందరికి కలిపి చెక్కుల రూపంలో వచ్చిన 4 లక్షల 99 వేల 400 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం మండల పార్టీ కార్యాలయంలో అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పూర్ణానందం, ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం లబ్దిదారులు మాట్లాడుతూ... సహాయం అందించి, తోడు నిలిచిన మంత్రి ప్రశాంత్ రెడ్డికి, సీఎం కేసీఆర్‌కు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గుల్లే లావణ్య గంగాధర్,ఎంపీటీసీ జక్కని మధుసూదన్, కోఆప్షన్ సభ్యుడు అష్రాఫ్, ఏర్గట్ల, తాళ్ళ రాంపూర్ పీఏసీఎస్ అధ్యక్షులు బర్మ చిన్న నర్సయ్య, పెద్దకాపుల శ్రీనివాస్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు తుపాకుల శ్రీనివాస్, వేశాల నర్సారెడ్డి, రైతు బంధు సమితి మండలాధ్యక్షులు సున్నపు అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.